# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, జూన్ 21, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరం – 1935, జ్యేష్ఠం – 31

**FRIDAY, THE 21st JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— IV No. - 4**

**31 - Jyeshtha, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ నాదెండ్ల మనోహర్

ఉప సభాపతి : శ్రీ మల్లు భట్టి విక్రమార్క

అధ్యక్షుల పేర్ల పట్టిక ః శ్రీ పి. కిష్టా రెడ్డి

శ్రీ జి. వెంకట శేషు

శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగా రావు

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్

కార్యదర్శి ః శ్రీ ఎస్. రాజ సదారాం

ఉప కార్యదర్శులు ః శ్రీమతి వి.గిరిజాసుందరి

శ్రీ కె. సత్యనారాయణ రావు

శ్రీ జి. వెంకటకృష్ణ

శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు

శ్రీమతి వై. వెంకట రమణమ్మ

సహాయ కార్యదర్శులు ః శ్రీ వి. నరసింహాచార్యులు

శ్రీమతి టి. సుశీల

శ్రీ జె. రామలింగేశ్వర రావు

శ్రీ హెచ్. ఎ. షఫీ

శ్రీ ఎం. విజయ రాజు

శ్రీ వి. రమేష్ కుమార్

శ్రీ పి. వి. సుబ్బారెడ్డి

శ్రీ టి. బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

శ్రీమతి టి. సత్యవేద కుమారి

శ్రీమతి ఎ. చంద్రభాగ

శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి

శ్రీమతి పి. శివదీక్ష

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(12వ సమావేశపు రెండవ సమావేశము : పదవ రోజు)

... .... శుక్రవారము, జూన్ 21, 2013

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం -1)

3. ప్రకటన-1

జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్న

లకు

సమాధానాలు సభలో ఉంచడం గురించి

4. ప్రకటన-2

నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు, నిబంధన 74, 344

క్రింద

నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

6. కమిటీ నివేదికలు సమర్పణ

7. సభా కార్యక్రమము

8. సభా కార్యక్రమము (కొనసాగింపు)

9. ప్రభుత్వ బిల్లు

2013, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ (నెం.3)బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.14/2013) (ఆమోదించబడినది)

10. 13 శాసనసభ 12వ సమావేశ కాలంలోని తొలి మరియు మలివిడత సమావేశముల

గణాంక వివరముల పట్టిక

-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## శుక్రవారము, జూన్ 21వ తేది, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

మిస్టర్ స్పీకర్ ః ఈ నాటి వాయిదా తీర్మానాలు ః

(1) స్థిరాస్తి వ్యాపారి కిడ్నాపు గురించి వస్తున్న వార్తలపై శ్రీ మోత్కుపల్లి నరసింహులు గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(2) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు, ఇతరులు మరియు డా. నాగం జనార్దన్ రెడ్డి గారు, డా. ఎస్.వేణుగోపాలాచారి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడ మైనది.

(3) రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో అభ్యర్థుల వయోపరిమితిని పెంచుట గురించి శ్రీమతి వై.ఎస్.విజయలక్ష్మి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(4) ప్రాజెక్టుల నిర్వాసితులకు పునరావాసం క్రింద ప్యాకేజీని అమలు చేయడంంలో జరుగుతున్న జాప్యం గురించి శ్రీ గుండా మల్లేష్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(5) స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి.ల రిజర్వేషన్ల గురించి శ్రీ ఎండ్ల లక్ష్మీ నారాయణ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(6) ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డు అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం గురించి శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

ఈ నాటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించడమైనది. ఇక ప్రశ్నోత్తరాల సమయంలోకి వెళ్దాం. మీరందరూ నాకు సహకరించండి.

Question No.41 (6146) has been withdrawn by the Members concerned. Now Q.No. 42 (5879). Minister for Finance.

(ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి 'తెలంగాణా అమరవీరుల ఆశయం కొనసాగిద్దాం' 'తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి' , 'తెలంగాణ అమరుల ఆశయాలను కొనసాగిస్తాం, తెలంగాణ రాష్ట్రం సాధిస్తాం', 'విద్యార్థులు, యువకులు, బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా. . . . నీకు చలనం లేదా', 'పార్టీలన్నీ తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలి', 'అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు చేతపట్టుకొని 'జై తెలంగాణ, జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా .........

(టిడిపి సభ్యులు తమ తమ స్థానాల నుండి పోడియం వద్దకు వెళ్లి, 'రాజకీయ నాయకుల బలవంతపు వసూళ్ళను అరికట్టాలి', 'ఉద్యమాన్ని తాకట్టుపెడుతున్న కేసీఆర్ కుటుంబం', ' ఉద్యమం పేరుతో కోట్లు దండుకుంటున్న కెసిఆర్ కుటుంబం ' అన్న ప్లకార్డులు పట్టుకొని ' కెసిఆర్ డౌన్, డౌన్ ', 'ఉద్యమ ముసుగులో మోసం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ డౌన్, డౌన్ ' అంటూ నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ : వ్యక్తిగత ఆరోపణలు సభలో చేసుకుంటూ ఎలా? Please no personal allegations. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. సభా మర్యాదను దయచేసి కాపాడండి. సభను వ్యక్తిగత ఆరోపణల కోసం వినియోగించుకోవడం సబబు కాదు. Please cooperate with the Chair to continue with the business of the House.

(Interruptions)

It is totally improper. No personal allegations please.

(Interruptions)

The House is adjourned for half an hour.

(The House then adjourned at 9.07 a.m. to meet again after half an hour)

ఉ.10.20

(విరామానంతరం సభ ఉదయం 10.22 ని.లకు తిరిగి సమావేశమైంది. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి సంబంధించిన కొంత మంది శాసనసభ్యులు పోడియం వద్దకు వెళ్లి 'తెలంగాణాపై సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి' 'యు.పి.ఏ. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు.)

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'ఉద్యమం ముసుగులో కోట్లాది రూపాయలను దండుకొంటున్న కె.సి.ఆర్. కుటుంబం' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు.

(అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

MR.DEPUTY SPEAKER: All the Questions are deemed to have been answered (42 (5879), 43 (6209), 44 (6381), 45 (6410), 46 (6342), 47 (5856), 48 (6283), 49 (6206) & 50 (6303)).

## ప్రకటన–1

### జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్న లకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule 7 of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 94 starred questions, 11 un-starred questions and 20 short notice questions which were not included in the Agenda dt. 21.6.13, are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

## ప్రకటన–2

### నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు, నిబంధన 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

I am also to announce to the House that in reply to the Starred, Unstarred and Short Notice Questions, Notices under Rule 74 and Rule 344 which were admitted and communicated to the department have been received. The Ministers concerned are directed to furnish replies directly to the Members.

All the Papers included in the Agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

" A Copy of the Report of the Comptroller and Auditor General of India (No.2) on "JALAYAGNAM" for the year 2012, as required under Article 151 (2) of the Constitution of India "

" A Copy of the Report of the Comptroller and Auditor General of India (No.5) on "Implementation of Mahatma Gandhi National Rural Employment Guarantee Act" for the year 2013, as required under Article 151 (2) of the Constitution of India "

" A Copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2012, as required under Article 151 (2) of the Constitution of India "

" A Copy of the Report of the Comptroller and Auditor General of India on "Economic Sector" for the year ended 31st March, 2012, as required under Articles 149 and 151 of the Constitution of India "

" A Copy of the Report of the Comptroller and Auditor General of India on "Revenue Sector" for the year ended 31st March, 2012, as required under Article 151 (2) of the Constitution of India "

" A Copy of the Report of the Comptroller and Auditor General of India (General & Social Sector) for the year ended 31st March, 2012, as required under Article 151(2) of the Constitution of India "

" A Copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 2011-2012, as required under Section 619 (2) of the Companies Act, 1956 "

" Copies in each of the Audit Reports of the Andhra Pradesh Pollution Control Board for the years 1997-1998, 1998-99, 1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003, 2003-2004, 2004-2005, 2005-2006, 2006-2007, 2007-2008, 2008-2009, 2009-2010 and 2010-2011, as required under Section 40(7) of Water (Prevention & Control of Pollution ) Act, 1974, along with reasons for delay "

" A Copy of the Notification issued in G.O.Ms.No.18, Agriculture and Cooperation (A.M.IV) Department, dated 4th February, 2013, as required under Section 33 (5) of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 "

## కమిటీ నివేదికలు సమర్పణ

SRI R. PRAKASH REDDY (CHAIRMAN, COMMITTEE ON PUBLIC ACCOUNTS): Sir, I beg to present:

1. “The Report (Eleventh) on Reports of the Comptroller and Auditor General of India (Civil) for the years 2003-04 and 2010-11 pertaining to Labour, Employment & Training Department."

2. “ The Report (Twelfth) on Reports of the Comptroller and Auditor General of India (Civil) for the years 2004-2005 and 2010-2011 pertaining to Consumer Affairs, Food and Civil Supplies Department. "

3. “ The Report (Thirteenth) on Report of the Comptroller and Auditor General of India (Civil) for the years 2010-11 pertaining to Health, Medical and Family Welfare Department."

4. “The Report (Fourteenth) on Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2010-11 pertaining to Home Department."

5. “The Action Taken Report (Fiftenth) on Action Taken by the Government on the Recommendations of the Committee on Public Accounts contained in the 1st Report of 13th Legislative Assembly pertaining to Health, Medical and Family Welfare Department.”

SMT. B. SATYAVATHI (CHAIRPERSON OF COMMITTEE ON WELFARE OF WOMEN, CHILDREN, DISABLED AND THE OLD AGED) : Sir, I beg to present:

“ The First Report of the Committee on Welfare of Women, Children, Disbaled and the Old Aged (2012-2013).”

SRI V. MITRASENA (MEMBER OF THE COMMITTEE ON WELFARE OF BACKWARD CLASSES): Sir, I beg to present:

“ The first Report of the Committee on Welfare of Backward Classes (2012-2013)”

MR.DEPUTY SPEAKER: Reports presented.

(అంతరాయం)

(తెలంగాణా ద్రోహులారా ఖబర్దార్, ఖబర్దార్ అంటూ టి.ఆర్.ఎస్. సభ్యులు పలుమార్లు నినాదాలు చేశారు.)

## సభా కార్యక్రమము

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, నేడు బడ్జెట్ సమావేశాల ఆఖరి రోజు. అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి నిమిత్తం అనేక కార్యక్రమాలను చేపట్టి వాటి నిమిత్తం ఎంతో పెద్దఎత్తున బడ్జెట్‌ని కేటాయించింది. గౌరవ ప్రతిపక్ష నాయకులను నేను కోరేదేమంటే, వారు చర్చల్లో పాల్గొంటే అది ఒక అర్థవంతమైన డిబేట్‌గా నిలిచిపోతుంది. రాబోయే సంవత్సర కాలం పాటు నిధులను ఏ విధంగా వినియోగించుకోవాలన్న విషయమై వారిచ్చే సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. స్థాయీ సంఘాల విషయమై నేను మొన్న కూడా చెప్పడం జరిగింది. ఈ కమిటీల్లో గౌరవ ప్రతిపక్ష సభ్యులు కూడా

ఉన్నారు. వారిచ్చిన సూచనలతో, ఈ స్థాయీ సంఘాలు తీసుకొన్న నిర్ణయాలపై నేడు సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. కాబట్టి, దయచేసి సభ నడవడానికి సహకరించమని ఫ్లోర్ లీడర్స్‌తోబాటు ప్రతిపక్ష సభ్యులనూ కోరుతున్నాను. ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరగకపోవడం వల్ల అనేక మంది సభ్యులకు మాట్లాడ్డానికి కూడా అవకాశం రాలేదు. ఈరోజైనా సరిగా సమయాన్ని వినియోగించుకొందాం. సభా సమయం వృధా కాకుండా సభ్యులందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I request all the Members to please resume your seats……….. Please resume your seats………

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె): అధ్యక్షా, ఈ సమావేశంలో బడ్జెట్‌పై చర్చించాల్సి ఉంది. నిన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసన సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు చేసిన వ్యాఖ్యలు అన్ పార్లమెంటరీగా ఉన్నాయి. వారు సభలో కనిపించడం లేదు. ఆయన చేసిన వ్యాఖ్యలను తొలగించాల్సిన అవసరం ఉంది. గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు 'గాలి' మాటలు చాలా మాట్లాడారు. ఆ విధంగా మాట్లాడ్డమే కాక, ఇటువైపు (కాంగ్రెస్ పార్టీలో) ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు గారిపై ఏ రకమైన వ్యాఖ్యలు చేశారో మనందరికి తెలుసు. నిన్న సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు....

MR.DEPUTY SPEAKER: Please do not get into personal.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, వారు నిన్న ఎలిగేషన్స్ చేశారు. శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు సీనియర్ శాసనసభ్యులై ఉండి, ఏ రకమైన భాష వాడారో మనందరం విన్నాం. కాబట్టి, ఈ రోజు ఆయన సభలోకి వచ్చి, నిన్న చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే వాటిని మీరు రికార్డ్స్ నుండి తొలగించాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: I have also gone through the records. All the personal allegations made by the respective Member will be expunged from the records. All the derogatory and un-parliamentary words which are used by the respective Member will be expunged.

(INTERRUPTIONS)

I request all the Members to please go back to your seats. Rajender garu, please request all your Members to resume the seats.

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ (కార్మిక శాఖా మంత్రి): అధ్యక్షా, గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు నిన్న సభ్యులను సంభోదిస్తూ, అసభ్యంగా మాట్లాడిన విషయమై నేను ప్రస్తుతం మాట్లాడదలచుకొన్నాను. ఆ విషయమై మీరు (టి.ఆర్.ఎస్ పార్టీ ) సహకరిస్తే నేను మాట్లాడతాను.

**ఉ.10.30**

సర్, ప్రధానంగా నిన్న ముద్దు కృష్ణమ నాయుడు గారు ఈ హౌస్‌లో మాట్లాడిన మాటలు ఏవైతే వున్నాయో........అందులో వారు టోటల్‌గా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడారు. ఆయనను చూస్తే ఎవరో ఏదో చేసుకుంటారట...*** • ఏదో చెప్పాడు సర్. నేను తమరి ద్వారా తెలియజేసేదేమంటే ఆయన లాగా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్లం కాదు సర్ మేము. నిన్న వారు ఈ సభలో ఏదైతే అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడుతూ మాట్లాడారో దానికి గాను ఈ రోజు ముద్దు కృష్ణమ నాయుడు గారు అన్ కండిషనల్‌గా ఈ సభకు, గౌరవ సభ్యులకు అపాలజీ చెప్పాలి సర్. ఆ విధంగా మాట్లాడి వారు ఈ సభలో వుండే నైతిక హక్కు కోల్పోయారు. అలా చెప్పకపోతే వారిని ఈ సభ నుండి బయటికి పంపించాలి సర్.

**MR.DEPUTY SPEAKER:** I am here to announce that all those words will be deleted from the records.

(స్పీకర్ పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు గట్టిగా "జై తెలంగాణా........... "
" జై తెలంగాణా........... " అంటూ "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి......... " అంటూ తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు. )

INTERRUPTIONS

**The House is adjourned for Half-an-hour.**

**(The House then adjourned at 10-32 a.m. for Half-an- Hour.)**

ఉ.11.50,

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.11.58 ని.లకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష
స్థానంలో ఉన్నారు)

* * *

మిస్టర్ స్పీకర్: ఈ రోజు బడ్జెట్ మలి విడత సమావేశాల చివరి రోజు. కాబట్టి దయచేసి గౌరవ సభ్యులందరూ సహకరించండి.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ టి.హరీష్ రావు, పోచారం శ్రీనివాస రెడ్డి, నల్లల ఓదేలు, జి.అరవింద్ రెడ్డి, గంప గోవర్ధన్ గౌరవ సభాపతి పోడియం దగ్గరకు చేరి "జై తెలంగాణ - జై జై

• Expunged as ordered by the Chair

తెలంగాణ" "అసెంబ్లీలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని" "వివిధ రాజకీయ పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని" నినాదాలు చేస్తూ ప్లకార్డ్సు చేతబూని సభకు అంతరాయం కల్గించసాగారు)

బడ్జెట్ పద్దులకు సంబంధించిన చర్చ నిమిత్తం ఇంకా సభలోని చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది. కొంత మంది సభ్యులు మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నారు. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఈరోజు మలి విడత బడ్జెట్ సమావేశాల చివరి రోజు. దయచేసి అందరూ సహకరించండి. Please go back to your seats.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నినాదాలు గౌరవ సభాపతి పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

ఈ రోజు చివరి రోజండి. దయచేసి గౌరవ సభ్యులందరూ సహకరించాలి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. We will take up discussion on the Appropriation Bill. Please go back to your seats.

(నినాదాల కొనసాగింపు, సభకు అంతరాయం)

మ.12.00

(INTERRUPTIONS)

ఈరోజు చివరి రోజు. దయచేసి సహకరించండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మనం అప్రాప్రియేషన్ బిల్‌పై డిస్కషన్ మొదలుపెడదాము. Please go back to your seats.

(స్పీకర్ పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "జై తెలంగాణా, జై జై తెలంగాణా", "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి " అంటూ నినాదాలు చేశారు)

ఈరోజు చివరి రోజు. దయచేసి సహకరించండి. Please go back to your seats.

(స్పీకర్ పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ఈ సందర్భంగా "తెలంగాణా రాజకీయ పార్టీలు ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి , "సోనియా గాంధీ గారు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలి "అంటూ నినాదాలు చేశారు)

దయచేసి సహకరించండి. చివరి రోజైనా దయచేసి సహకరించండి. I am appealing to all the Members. అనేక మంది సభ్యులు మాట్లాడాలని ఆసక్తి చూపిస్తున్నారు. సభా సమయాన్ని మీరు

ఉపయోగించుకోండి. అప్రాప్రియేషన్ బిల్లుపైన మీరు విస్తృతంగా చర్చించవచ్చు. ఈ సమస్యపైన మాట్లాడండి.

(స్పీకర్ పోడియం వద్ద వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "జై తెలంగాణా, జై జై తెలంగాణా", "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి " అంటూ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు)

Please co-operate. Please go back to your seats. This is not the way to run the House. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(Continued interruptions)

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 12.05 PM)

**(After the break, the House re-assembled at 1.30 p.m. with the Hon'ble Speaker in the Chair)**
**********

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

(At this stage, TRS and the BJP Members rushed to the podium and started raising the slogans – we demand Telangana - Resolution in favour of Telangana should be passed in the House and passed on to the Government of India in turn to table a Bill for creating statehood to the Telangana region in Andhra Pradesh)

MR. SPEAKER: Please cooperate with the Chair. To-day is the last working day for the House. We have to pass the Appropriation Bill. I request the Members to please go back to your seats.

(Interruptions)

I request the Minister for Finance to make an appeal to the agitating members.

(నినాదాల కొనసాగింపు)

("జై తెలంగాణ, జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

సభా సమయాన్ని ఉపయోగించుకోండి. మీరు కూడా చర్చలో పాల్గొనండి.

(అంతరాయం)

మీరు కూడా మాట్లాడితే ఉపయోగం ఉంటుంది కదా! మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, మీ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను. బడ్జెట్ సమావేశాలకు ఇది చివరి రోజు. ఈ రోజు అనేక ప్రజాసమస్యలను సభలో చర్చించుకొనే అవకాశముంది. ఇవాళ అప్రాప్రియేషన్ బిల్లు కూడా చర్చకు రావలసి ఉంది. అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడేటప్పుడు కూడా తమ తమ అభిప్రాయాలను ఆయా పార్టీలు ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం ఈ చర్చలో అవకాశముంది కాబట్టి అందులో భాగంగా వారు చెప్పవచ్చు. అందుకు ఉన్నటువంటి అవకాశాలను ఉపయోగించుకొని చర్చలో పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను. వారు అనుకున్నటువంటి ప్రతి విషయానికి చర్చలో భాగంగా మాట్లాడుకొనే అవకాశముంది కాబట్టి ఈ చర్చలో వారు సమగ్రంగా భాగస్వాములు కావాలని, అప్రాప్రియేషన్ బిల్లులో

అందరూ సహకరించాలని తమ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభ సజావుగా సాగడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(నిరంతర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి అందరూ అప్రాప్రియేషన్ బిల్లుకు సహకరించండి. కొద్ది సేపు అయినా సభా సమయాన్ని వినియోగించుకోండి. అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడండి.

(నినాదాల కొనసాగింపు)

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

(Interruptions)

It is very unfortunate. Please cooperate with the Chair. Now I request the Minister for Finance to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013 (L.A.Bill No. 14 of 2013)

## ప్రభుత్వ బిల్లు

### 2013, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ (నెం.3)బిల్లు

### (ఎల్.ఎ.బిల్లు నెం.14/2013) (ఆమోదించబడినది)

SRI ANAM RAMANARAYANA REDDY: I beg move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013"

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

Now consideration of the Bill.

SRI ANAM RAMANARAYANA REDDY: I beg move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013 be taken into consideration"

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. SPEAKER: There are no amendments to the Clause 2, Clause 1, Enacting Formula and Long title and they are before the House.

"The Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill"

SRI ANAM RAMANARAYANA REDDY: I beg move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013 be passed"

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2013 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

Now the statistics of the House from the date of its commencement on 10th June, 2013 and till this moment are as follows:

## 13 శాసనసభ 12వ సమావేశ కాలంలోని తొలి మరియు మలివిడత సమావేశముల గణాంక వివరముల పట్టిక

FIRST MEETINGS FROM : 13TH TO 26TH MARCH, 2013
SECOND MEETINGS FROM : 10TH TO 21ST JUNE, 2013

* * *

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | ::: | 20 |
| 2. | No. of Hours for which the Assembly worked | ::: | 57 Hrs. 29 Mts. |
| 3. | No. of Starred Questions answered | ::: | 93 |
| 4. | No. of Answers to the Starred Questions Placed on the Table of the House | :: | 94 |
| 5. | No. of answers to Un -Starred Questions included in the lists and circulated to the Members (Printed List) | :: | 15 |
| 6. | No. of answers to Un -Starred Questions placed on the Table of the House | ::: | 11 |
| 7. | No. of Answers to Short Notice Questions placed on the Table of the House | ::: | 20 |

| | | | |
|---|---|---|---|
| 8. | No. of Bills Introduced | ::: | 14 |
| 9. | No. of Bills Passed | ::: | 16 |
| 10. | No. of Committee Reports presented | ::: | 7 |
| 11. | No. of D.R.S. Committee Reports presented | ::: | 12 |
| 12. | No. of Members participated in the discussion | ::: | 96 |
| 13. | No. of Ministers participated in the discussion | ::: | 26 |
| 14. | Statement made by the Chief Minister | ::: | 1 |
| 15. | Statement made by the Ministers | :: | 2 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 21.06.2013**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 146 |
| 2. | Telugu Desam Party | ::: | 79 |
| 3. | Telangana Rashtra Samithi | ::: | 17 |
| 4. | Y.S.R. Congress Party | ::: | 17 |
| 5. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 7 |
| 6. | Communist Party of India | ::: | 4 |
| 7. | Bharatiya Janata Party | ::: | 3 |
| 8. | Communist Party of India (Marxists) | ::: | 1 |
| 9. | Lok Satta Party | ::: | 1 |
| 10. | Independents | ::: | 3 |
| 11. | Nominated | ::: | 1 |
| 12. | Vacant | ::: | 16 |
| | **Total** | ::: | **295** |

Now with the consent of all the Members, I adjourn the House sine die.

(The House then adjourned at 1.05 p.m. sine die.)